# నిధులు వచ్చేనా.. పనులు జరిగేనా?

## నగరంలో ఆగిన అభివృద్ధి

కరీంనగర్ కార్పొరేషన్, ఆగస్టు 12 : కరీంనగర్‌లో సీఎం అక్యూరెన్స్ నిధులతో మొదలుపెట్టిన అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. దీంతో నగరంలోని అనేక డివిజన్లలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే కార్పొరేటర్లు అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని మంత్రుల నుంచి హామీలు తప్ప పనులు మాత్రం మొదలు కాలేదు. ముఖ్యంగా సంబంధిత కాంట్రాక్టర్‌కు సీఎం అక్యూరెన్స్ కింద చేపట్టి పనుల బిల్లులు రావాల్సి ఉండడం, అవి వస్తేనే మిగిలిన పనులు చేస్తానంటున్నాడని బల్దియాలో ప్రచారం జరుగుతోంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ మేరకు నిధులు ఎప్పుడు వస్తాయన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పలు డివిజన్లలో రోడ్ల సమస్యలపై వివిధ పార్టీల నాయకులు, కార్పొరేటర్లు సైతం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అయినా, ఇప్పటి వరకు ఎక్కడా పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఆయా రోడ్లన్నీ పూర్తిగా గుంతలు పడి అధ్వాన్నంగా మారుతున్నాయి. మరోవైపు వినాయక నవరాత్రులు సమయం దగ్గర పడుతుండగా, ప్రతిమలను తీసుకురావడం.. శోభాయాత్రకు తరలించడం ఈ రోడ్లపై సాధ్యమవుతుందా? అని కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ రోడ్లను తవ్వి మధ్యలోనే పనులు వదిలేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు వస్తాయని చెబుతున్నారు. తాత్కాలిక మరమ్మతులు అయినా చేయించాలని కోరుతున్నారు. పనులు జరుగుతాయో లేదో తెలియక కొందరు కార్పొరేటర్లు వారే శ్రమధానంతో తాత్కాలికంగా రోడ్లను బాగు చేసుకుంటున్నారు.



కిసాన్‌నగర్‌లో రోడ్డు బాగు చేస్తున్న కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, స్థానికులు

**రోడ్డు మరమ్మతు కోసం 3వ డివిజన్‌లో శ్రమదానం**

మూడో డివిజన్‌లోని కిసాన్‌నగర్ ప్రాంతంలో రోడ్డు అభివృద్ధి పనులను సీఎం అక్యూరెన్స్ నిధులతో చేపట్టేందుకు టెండర్లు చేపట్టారు. అయితే, ఈ పనులు ఇప్పటి వరకు మొదలు కాకపోవడంతో స్థానిక ప్రజలు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, వినాయక చవితి కోసం ప్రతిమలను తీసుకురావడానికి, నిమజ్జనానికి తరలించేందుకు ఇబ్బంది కాకుండా ఉండేందుకు స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టడంతోపాటు దాతల సహకారంతో ఇసుక, కంకర, సిమెంట్ తీసుకువచ్చి శనివారం స్థానిక నాయకుల శ్రమదానంతో తాత్కాలిక పనులను చేపట్టారు. గుంతలను పూడ్చి ప్యాచ్ వర్క్ చేశారు.

# సమ్రీన్‌కు సాయం చేయండి

## చికిత్సకు దాతలు సహాయపడాలని వేడుకోలు

విద్యానగర్, ఆగస్టు 24 : రెక్కాడితేనే గాని డొక్కాడని కుటుంబం వారిది. ఏడాది క్రితం పెళ్లి చేసుకొని అన్యోన్యంగా జీవిస్తున్న సమ్రీన్ – ఇమ్రాన్ దంపతులపై విధి పగబట్టింది. పేదరికంలోనూ కష్టాన్ని నమ్ముకొని చెరో పనిచేసుకుంటున్న వారిని అనుకోని ప్రమాదం ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టింది. ఇప్పటికే రూ.5 లక్షలు చికిత్సకు ఖర్చు కాగా, మరో రూ.5 లక్షల కోసం తెలిసిన వారందరినీ అడిగినా అప్పు దొరకకపోవడంతో తల్లడిల్లుతున్నారు. అనారోగ్యం నుంచి ఎలా బయటపడాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నగరంలోని రాంనగర్‌కు చెందిన సమ్రీన్–ఇమ్రాన్‌కు ఏడాది క్రితం వివాహం జరిగింది. ఇమ్రాన్ నగరంలో ప్లంబర్‌గా పనిచేస్తుండగా, సమ్రీన్ రాంనగర్‌లోనే ఓ పిండిగిర్నీలో పనిచేస్తోంది. రెండు నెలల క్రితం పిండి పడుతున్న క్రమంలో ఆమె చున్నీ గిర్నీ పట్టాలో చుట్టుకోవడంతో పాటు తల వెంట్రుకలు అందులో చిక్కుకున్నాయి. మోటర్ స్పీడ్‌కు వెంట్రుకలు చుట్టుకొని లాగడంతో తల మీద ఉన్న స్కిన్‌తో సహా వెంట్రుకలు పట్టాలో చిక్కుకున్నాయి. దీంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. వెంటనే ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించి వైద్యం చేయించగా రూ.5 లక్షల వరకు ఖర్చయ్యాయి. ఉన్నదంతా ఊడ్చినట్టయింది. ప్రస్తుతం రెండు రోజులకోసారి డ్రెస్సింగ్ చేయించేందుకు రూ.1800 వరకు ఖర్చు అవుతుండగా, ఇవి కూడా దొరకడం గగనంగా మారింది. ఇన్నాళ్లు ఇద్దరు పనిచేస్తేనే ఇల్లు గడవగా, ప్రస్తుతం ఇమ్రాన్ ఒక్కడే పనిచేస్తున్నాడు. ఆయనకు వచ్చే కూలీ డబ్బులు కాస్తా డ్రెస్సింగ్‌కు పోతున్నాయి. ఇంత చేస్తున్నా మరోమారు ప్లాస్టిక్ సర్జరీ చేస్తే తప్ప ఫలితం ఉండదని, దీనికి మరో రూ.5 లక్షల వరకు ఖర్చవుతాయని వైద్యులు వెల్లడించారు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఆ దంపతులు ఉన్నారు. దయార్ద్రహృదయుల ఆపన్న హస్తం కోసం ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎవరైనా సహాయం చేయాలనుకునే వారు గూగుల్ పే/ఫోన్ పే నెంబర్ 9515022395కు, లేదా అకౌంట్ నెంబర్ : 79080538797, IFSC : SBIN0RRDCGBకు పంపించాలని వేడుకుంటున్నారు.

# చదువుకున్న బడికి విరాళం

గంగాధర, ఆగస్టు 24 : తాను చిన్నప్పుడు చదువుకున్న బడికి పూర్వ విద్యార్థి రూ.75 వేల విరాళం అందించి ఉదారత చాటుకున్నాడు. మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన చింద రమేశ్ కేరళ గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్‌గా పని చేస్తుండగా, ఇతను గర్శకుర్తి ప్రభుత్వ పాఠశాలలో 1995 వరకు పదో తరగతి చదువుకున్నాడు. తాను చదువుకున్న పాఠశాలకు ఏదైనా సహాయం చేయాలని అనుకున్నాడు. తాను పని చేస్తున్న బ్యాంకు ద్వారా కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో గ్రంథాలయం అభివృద్ధికి రూ.75 విరాళం అందజేశాడు. విరాళం అందజేసిన రమేశ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఎంఈవో వేణుకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేరళ బ్యాంకు జీఎం రమేశ్

# హెర్నియాకు యశోదలో అత్యాధునిక సర్జరీ

## సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ కోన లక్ష్మీకుమారి



మాట్లాడుతున్న సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ కోన లక్ష్మీకుమారి

విద్యానగర్, ఆగస్టు 24: హెర్నియాకు సోమాజిగూడ యశోద దవాఖానలో అత్యాధునిక రోబోటిక్ సర్జరీ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు దవాఖాన సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ కోన లక్ష్మీకుమారి తెలిపారు. శనివారం కరీంనగర్ యశోద మెడికల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. హుస్నాబాద్‌కు చెందిన 67 ఏళ్ల ఉమాదేవికి రోబోటిక్ ఇంగువినల్ హెర్నియా రిపేర్ విజయవంతంగా చేసినట్లు తెలిపారు. ఉమాదేవి హెర్నియాతో బాధపడుతూ యశోద దవాఖానకు రాగా అల్ట్రాసౌండ్ వంటి అవసరమైన పరిశోధనలు చేసి కుడి ఇంగువినల్ హెర్నియా ఉన్నట్లు నిర్ధారణ చేశామన్నారు. ఆమె వయసు రీత్యా సాధారణ సర్జరీ వీలు కాదని కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు రోబోటిక్ సర్జరీకి ఒప్పుకున్నట్లు వెల్లడించారు. దీంతో అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ సర్జికల్ రోబోట్ అయిన డావిన్సీ జీ సిస్టమ్‌ని ఉపయోగించి రోబోటిక్ ఇంగువినల్ హెర్నియా రిపేర్ చేసినట్లు తెలిపారు. రోబోతో సర్జరీ సులభంగా ఉంటుందని, 360 డిగ్రీలు ఇన్‌స్ట్రుమెంట్ పనిచేయడం దీని గొప్పతనమన్నారు. పేషెంట్‌కు రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉండదని, ఇంట్రా ఆపరేటివ్ సమస్యలు లేకుండా ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందన్నారు. ఉమాదేవికి శస్త్రచికిత్స జరిగిన మరుసటి రోజు సాధారణ ఆహారం ఇచ్చామని, ఆమెకు ఎలాంటి నొప్పి లేకుండా ఉండడంతోపాటు రెండు రోజులకే డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. ఈ చికిత్స రోగులకు వంద శాతం ఉపయోగకరంగా ఉందని, వైద్యులు పూర్తి సహకారం అందించారని ఉమాదేవి భర్త అంజనేయులు తెలిపారు.


RAO GARI LAUGH-BUSTER నేడే చూడండి



విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 6.45 PM (4k laser Dolby Atmos Newly Renovated)
సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00PM
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00PM
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్నన్‌ఘాట్ 11.00,6.00
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నవ్వుల పండుగ కుటుంబసమేతంగా ఈ చిత్రం చూసి ఎంజాయ్ చెయ్యండి!
BLOCKBUSTER విజయవంతమైన 2వ వారం




దేవి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
GEETHA FILM DISTRIBUTORS

MONSTROUS BLOCKBUSTER నేడే చూడండి



విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 2.45,10.00PM (4k laser Dolby Atmos Newly Renovated)
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



3వ వారం
సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



2వ వారం
సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI MOVIE DISTRIBUTORS LLP